**Publication: Sakshi** **Date: Thursday, 22nd January, 2015**

**Edition: Hyderabad**

# జాతీయస్థాయి సదస్సుకు నాలుగు జట్లు

బంజారాహిల్స్: సమాజంలో మార్పును తీసుకొచ్చేందుకు ఉపయోగపడే ఆలోచనలను వెలికితీసేందుకు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇటీవల నిర్వహించిన 'హ్యాపీ ఇండియా' ప్రాజెక్టులో సరూర్‌నగర్‌కు చెందిన సంస్కృతి ది స్కూల్ పాఠశాలకు చెందిన నాలుగు జట్లు హైదరాబాద్‌లో విజేతలుగా నిలిచాయి. గత నెలలో నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల్లో భాగంగా నగరంలోని సుమారు 50కి పైగా స్కూళ్లకు చెందిన జట్లు తమ ఆలోచనలు అందజేశాయి. వీటిలో సంస్కృతి పాఠశాలకు చెందిన రోరింగ్ సోల్జర్స్, శ్రద్ధ, చాంప్స్ ఇండియన్ యంగ్‌స్టర్స్ జట్లు నగరం నుంచి అత్యుత్తమ ఆలోచనలతో ప్రాజెక్టులు రూపొందించిన జట్లుగా ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం బంజారాహిల్స్ రోడ్‌నెం. 2లోని ఇండియా ఫస్ట్ సంస్థలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. రోరింగ్ సోల్జర్స్ జట్టు వాడేసిన టైర్లు, ప్లాస్టిక్‌తో ఇంధనాన్ని తయారు చేస్తే పర్యావరణానికి ఏ విధంగా మేలు చేస్తుందో వివరించారు. శ్రద్ధ జట్టు పాఠశాల మానేసిన పేద చిన్నారులకు విద్యనందించేందుకు బాల గురుకుల్ పేరుతో సాయంత్రం స్కూల్‌ను ప్రారంభించిన వైనాన్ని వివరించారు. చాంప్స్ జట్టు సౌర విద్యుత్ వినియోగంపై ప్రజల్లో ఏ విధంగా అవగాహన కల్పించవచ్చో వివరించడంతో పాటు ఆచరణలో చేసినట్లు తెలిపారు. ఇండియన్ యంగ్‌స్టర్స్ జట్టు పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలను పెంచేందుకు చేయాల్సిన కార్యక్రమాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ నాలుగు జట్లు ఫిబ్రవరి 7న ముంబయిలో జరగనున్న జాతీయస్థాయి సదస్సులో తమ ఆలోచనలను పంచుకునే అవకాశం దక్కించుకున్నాయని ఇండియా ఫస్ట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మోహిత్ రోచ్లానీ తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 15 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారిలో 25 అత్యుత్తమ ఆలోచనలను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

A Joint Venture of
Bank of Baroda Legal & General Andhra Bank